ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024
5
అనంతపురం

జిల్లా అభివృద్ధికి మేనిఫెస్టో ప్రకటించాలి

◆టిడిపి, వైసిపి అభ్యర్థులను కలుస్తాం

◆సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ జిల్లా అభివద్ధికి మ్యానిఫెస్టోలో ప్రణాళికలు ప్రకటించాలని సిపిఎం కోరింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వైసిపి, తెలుగుదేశం పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను మంగళవారం నుంచి ఈనెల 8వ తేదీ లోపు అందరినీ కలిసి జిల్లా అభివద్ధికి సిపిఎం సూచిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను వారికి వివరిస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో జిల్లా అభివద్ధి వెనుకబడిందన్న విషయాలను ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయన్నారు. వ్యవసాయం, నీటిపారుదలలో జిల్లాలో అత్యంత వెనుకబడి ఉందన్నారు. వ్యవసాయంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం భూగర్భ జలాలు అడుగంటి తోటలు ఎండిపోతున్నాయని తెలిపారు. గత సంవత్సరం ప్రకటించిన పంట నష్ట పరిహారం ఇప్పటివరకు రైతు ఖాతాలకు జమ చేయలేదన్నారు. దీనివల్ల ప్రభుత్వాల పట్ల రైతులకు విశ్వాసం సన్నగిల్లుతుందని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలు, వలసలు నేటికీ కొనసాగుతున్నాయని వివరించారు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ, సాగునీటి కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు లేకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర అసంతప్తిలో ఉన్నారని తెలిపారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రయివేటు పరం అయ్యి మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, పేదలపై అధిక ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో విద్యా, వైద్య వ్యవస్థలను అభివద్ధి చేయడానికి ఆయా పార్టీలు స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివద్ధికి నిర్దిష్ట ప్రతిపాదనలు లేకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాకు జరిగే ఉపయోగం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అభివద్ధి మేనిఫెస్టోను అన్ని పార్టీలూ ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

◆ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు

◆ సంక్షేమంలో ఎలాంటి కోతలుండవ్..

◆ 'రా కదలిరా' సభలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు

రా..కదిలి రా బహిరంగ సభకు హాజరైన టిడిపి శ్రేణులు, (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు)

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, పెనుకొండ

టిడిపి అధికారంలోకి వచ్చాక అనంతపురం జిల్లాలోని పేరూరు, బిటిపి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని నారా చంద్రబాబు నాయడు హామీనిచ్చారు. టిడిపి చేపట్టిన 'రా కదలరా' కార్యక్రమం మగింపు సభ పెనుకొండలో సోమవారం జరిగింది. కియా పరిశ్రమ ఎదుట ఏర్పాటు చేసిన ఈ సభకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి వేలాదిగి టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు తరలొచ్చారు. ఈ సభలో చంద్రబాబునాయుడు వైసిపిపై విమర్శలు గుప్పిస్తూనే తాము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామన్న దానిపైనా హామీలిచ్చారు. పేరూరు ఎత్తిపోతలను పూర్తి చేస్తామని, బిటిపికి నీటిని అందిస్తామని హామీనిచ్చారు. అదే విధంగా డ్రిప్, స్ప్రింక్లర్లకు సబ్సిడీని 90 శాతంతో మునుపటిలాగా ఇస్తామని హామీనిచ్చారు. రైతులకు సోలార్ పంపుసెట్లు అందజేసి విద్యుత్‌కు ఖర్చు లేకుండా చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతాలో సాగునీటికి ప్రాధాన్యతనిచ్చింది టిడిపినే అని చెప్పారు. గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు పూర్తి చేసామని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఈప్రాజెక్టులను విస్మరించారన్నారు. ఇటీవల రాప్తాడు జరిగిన సిద్ధం సభలోనైనా ఈ ప్రాంతానికి ఏమి చేశానన్నది వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చెప్పాలేదని విమర్శించారు. టిడిపి అధికారంలోనున్న ఐదేళ్లలో సాగునీటి కోసం రూ.64 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. భవిష్యత్తులోనూ సంక్షేమంలో కోతల్లేకుండా ప్రజలకు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఉపాధి కోసం బెంగళూరు ఇతర ప్రాంతాలకు వెళితే వెంటనే పింఛన్లు తొలగిస్తున్నారని, అలాకాకుండా మూడు మాసాలైనా తొలగించకుండా ఇస్తామని హామీనిచ్చారు. సత్యసాయి జిల్లాలో వైసిపి ఎమ్మెల్యేల అక్రమాలు అన్నీఇన్నీ కావని ఒక్కో ఎమ్మెల్యే గురించి చంద్రబాబు వివరించారు. వీరు పెద్దఎత్తున ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. కొంత మందిని వేరే ప్రాంతాలకు బదిలీలు చేసారని తెలిపారు. నియోజకవర్గం మారితే ఇక్కడ చెత్తగానున్నది అక్కడ స్వర్ణమవుతుందా అని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నిల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లోనూ టిడిపి గెలిపించాలని, అందుకోసం ఈ నలభై రోజులు అందరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో ఆర్థికంగా ఎంతో దెబ్బతిందన్నారు. ఉద్యోగులకు వేతనాలు రావాలన్న అప్పులు పుట్టాల్సిందేనని అన్నారు. సంక్షేమ రాజ్యాం టిడిపితోనే సాధ్యమని చెప్పారు. సిద్ధం అని చెబుతున్న ముఖ్యమంత్రి దేనికి సిద్ధమో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యోగులకు పిఆర్‌సి ఇస్తామని ఇవ్వకుండా ఉన్నందుకు సమాధానం చెప్పడానికి సిద్ధమా... బాబాయ్ హత్య కేసులో నిందితులను ఎందుకు కాపాడుతున్నారో చెప్పడానికి సిద్ధమా... దళిత వ్యక్తిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన దానికి సమాధానం చెప్పడానికి సిద్ధమా... తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని హత్య చేసిన దానికి సమాధానం చెప్పడానికి సిద్ధమా..! అంటూ బాలకృష్ణ ప్రశ్నలు సంధించారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సంసిద్ధులవ్వాలని పిలుపునిచ్చారు.

వైసిపి ఎమ్మెల్యేలపై బాబు ఫైర్

రా..కదిలి రా సభ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యేపై చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కోక్క వైసిపి ఎమ్మెల్యే పేరు చెబుతూ వారి అవినతి, అక్రమాలను ఎండగట్టారు. పెనుకొండ శంకర్ నారాయణ పెద్ద ఎత్తున అవినీతి చేశాడన్నారు. రాప్తాడులో తోపుదుర్తి అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. అక్కడ లేఅవుట్ వేయాలన్నా కప్పం కట్టాల్సిందే అన్నారు. రైతు భూమి అమ్మలేదని మామిడి చెట్లు నరికించిని సంస్కృతి తోపుదుర్తిది అన్నారు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు ఎమ్మెల్యే కేతిరెడ్డి అన్నారు. కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి లక్ష్మీ నరసింహ స్వామిని కూడా వదల్లేదన్నారు. ఇలా ఒక్కో ఎమ్మెల్యే గురించి చంద్రబాబు చెబుతూ వచ్చే ఎన్నికల్లో వారిని ఓడించాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ, శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల టీడీపీ ఎన్నికల పరిశీలకులు కోవెల మూడి రవీంద్ర, డాక్టర్ నరసింహ రావు, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘు నాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి, జనసేన నాయకులు టీసీ.వరుణ్, చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రా కదలిరా సభలో పాల్గొన్న జిల్లా టిడిపి నాయకులు

జెఎన్‌టియు బీటెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

జెఎన్‌టియు పరిధిలో డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించిన బీటెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్ ఫలితాలు, బీటెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15), (ఆర్19) సప్లిమెంటరీ ఫలితాలు, బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ ఫలితాలు, బీటెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15 లాస్ట్ ఛాన్స్) ఫలితాలు, బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15 లాస్ట్‌ఛాన్స్) సప్లిమెంటరీ ఫలితాలు, ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ బి.చంద్ర మోహన్ రెడ్డి సోమవారం తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్ సైట్ www.jntua.ac.inను సంప్రదించాలని తెలిపారు.

వీవోఏల సమస్యలపై ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న వివోఏలు

వివోఏల కాలపరిమితి సర్క్యలర్‌ను రద్దు చేయాలని వివోఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎం.నాగమణి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివోఏలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వివోఏల మెర్జ్‌ను ఆపాలన్నారు. 2021 నుంచి 15 సంఘాలు ఉన్న వివోఏలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నా రు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. రూ.20 లక్షల రూపాయలు ఇచ్చిన గ్రూపులకు వడ్డీ రాయితీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి రామకష్ణ, నాయకులు మనోహర్, షబానా తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ బుక్లెట్ ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

అన్ని రంగాల్లో మహిళాభివృద్ధి

ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాకారం అవుతుందని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి తెలిపారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ఐద్వా, యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ బుక్‌లెట్‌ను సోమవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు మహిళల ప్రాధాన్యత ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు పడుతున్నాయన్నారు. చట్టసభల్లో మహిళలకు నేటికీ సముచిత స్థానం లభించకపోవడం విచారకరం అన్నారు. రిజర్వేషన్ ప్రక్రియ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారే తప్ప మహిళలకు న్యాయం చేయాలనే ఆలోచనలు ఇప్పటివరకు పాలించిన. పాలిస్తున్న పార్టీలకు లేదన్నారు. మహిళల భాగస్వామ్యంతోనే ప్రపంచాభివద్ధి సాధ్యమవుతుందని వాస్తవాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎం.నాగమణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నాగభూషణ, ఏటీఎం నాగరాజు, తిరుమలేశు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, సీనియర్ నాయకులు జిలాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలు, వార్డు వాలంటీర్లు, డీలర్లపై ఫిర్యాదు

రాయదుర్గం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న చౌక దుకాణం డీలర్లు, పట్టణ పేదరిక నిర్మూలన పథకం రీసోర్స్ పర్సన్లు, వార్డు వాలంటీర్లపై చర్యలు తీసుకోవా లని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి ఇనాయత్, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, నాయకులు మహబూబ్‌బాషా, వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి తదితరులు తహశీల్దార్ చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ పి. కిషోర్‌కు వినతి పత్రాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరిపై జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంపత్‌కుమారి, భారతి, ధనార్జన, తిప్పేస్వామి, వై.వెంకటేశులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

రాగిపిండిపై అదనపు వసూలు

రేషన్ డీలర్ల చేతివాటం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఈ నెలలో ప్రభుత్వం చౌకధాన్యపు డిపోల ద్వారా రాగి పిండిని పంపిణీ చేస్తోంది. చౌక ధాన్యపు దుకాణాల ద్వారా రూ.11తో వీటిని అందిస్తున్నారు. బుక్కరాయ సముద్రం మండలంలో ఉన్న 51 ఎఫ్‌పి షాప్‌లకు మార్చి నెలకు సంబంధించి 216.7 క్వింటాళ్ల రాగి పిండి వచ్చింది. ఇందులో ఎఎవై కార్డులకు 10.41 క్వింటాళ్లు, బిపిఎల్ కార్డులకు 206.29 క్వింటాళ్ల కేటాయింపులు జరిగాయి. ఎఎపి కార్డులకు రాగి పిండి పంపిణీ లేదు. పంచదార 202.40 క్వింటాళ్లను కేటాయించారు. ఇందులో ఎఎవై కార్డులకు 20.82 క్వింటాళ్లు, బిపిఎల్ కార్డులకు 181.58 క్వింటాళ్లు కేటాయించారు. రూ. 11 ప్రకారం రాగిపిండిని కార్డు దారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మండలంలోని రేషన్ డీలర్లు, ఎండియు వాహన ఆపరేటర్లు చిల్లర లేదన్న సాకుతో రూ.15 ప్రకారం కార్డుదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి కిలోపై రూ.4అదనంగా కార్డుదారుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇక పంచదార ప్యాకెట్ రూ.17కు అమ్మాల్సి ఉండగా దానిపై కూడా రూ.3 అదనం కలిపి రూ.20 తీసుకుంటున్నారు. అదనంగా వసూలు చేయడం ద్వారా రాగి పిండి అమ్మకాల ద్వారా 86,680, పంచదార అమ్మకాల ద్వారా రూ.60,720 మొత్తం కలిపి రూ.1,47,400 ప్రజలపై అదనపు భారం పడుతోంది. అదనపు ధరలపై ప్రజలు ఎవరైనా ప్రశ్నిస్తే తానొక్కిడిన అమ్మడం లేదని అన్ని రేషన్‌షాపుల బండ్ల వద్ద ఇదే పరిస్థితి ఉందని డీలర్లు చెబుతున్నారు. అదనంగా డబ్బులు తీసుకుంటున్న విషయం అధికారులకు తెలిసినా వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి రాగిపిండి, చెక్కరపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న డీలర్లు, ఎండియు వాహన ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల కమిషన్‌కు పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలు

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

జిల్లా నుంచి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్‌కు ఈనెల మంగళవారం నాటికి పంపనున్నట్లు కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సోమవారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా 23 సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నామన్నామన్నారు. 4 స్థానాల మార్పు. 85 కేంద్రాలకు పేర్లు మార్చేలా ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 4 సహాయక పోలింగ్ కేంద్రాలు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2, అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 15, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఆర్వోల నుంచి ప్రతిపాదనలు అందాయన్నారు. 1,450 నుంచి 1,500 మధ్య ఓటర్లు ఉంటే సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపునన్నట్లు చెప్పారు. పోలింగ్ స్టేషన్ల స్థానాల మార్పు, పేర్ల మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి ఓటర్లకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రెండు రోజుల్లోపు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించే ఏర్పాటు చేస్తామన్నారు. లిఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఈఆర్ఒలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, కరుణకుమారితో పాటు వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'పది' నుంచి మినహాయింపు ఇవ్వండి

డిఇఒకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షల విధుల నుంచి దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న, ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఇఒను సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న వారిని వైద్యుల సూచన మేరకు మినహాయింపు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులకు పరీక్షల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా, అడిషనల్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా సీనియర్ పాఠశాల సహాయకులను నియమించాలన్నారు. విద్యార్థుల సంఖ్య 300 పైగా ఉన్న పరీక్షా కేంద్రాలకు అడిషనల్ డిపార్ట్‌మెంట ఆఫీసర్స్‌ని నిర్మించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్‌లుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను నియమించాలన్నారు. 8 కిలోమీటర్లు దాటి పరీక్షల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు టిఎ,డిఎ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పరీక్షలు రాస్తున్న పిల్లలందరికీ బల్లలను ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లో పిల్లలు, నిర్వహణా సిబ్బందికి అవసరమైన మేరకు మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సరళ, కార్యదర్శి ప్రమీల, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ వివిధ మండలాల నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర, ఆదిశేషు, పవన్ పాల్గొన్నారు.

'అనంత'కు చేరిన 'పది' ప్రశ్నాపత్రాలు

కెఎస్‌ఆర్ స్కూల్‌కు వచ్చిన పది ప్రశ్నాపత్రాలు

అనంతపురం సిటీ : జిల్లా కేంద్రామైన అనంతపురం నగరానికి సోమవారం పదో తరగతి ప్రశ్న పత్రాలు చేరాయి. ప్రశ్నపత్రాల బండిల్స్‌ని డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, డిఇఒ బి.వరలక్ష్మి, ఎసి గోవింద నాయక్ పోలీస్ బందోబస్తు మధ్య కెఎస్ఆర్ గర్ల్స్ హైస్కూలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ఓబుళపతి, టియు ఆఫీస్ పర్యవేక్షకులు సరళకుమారి, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రిప్ప పైపుల చోరీలో పోలీసుల తీరుపై రైతుల ఆగ్రహం

పోలీసు స్టేషన్‌లో ఉన్న బొలేరో వాహనం

ప్రజాశక్తి-పుట్లూరు

అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో పాటు మామూళ్లు తీసుకుని డ్రిప్పు పైపులు చోరీకి పాల్పడిన వ్యక్తిని పోలీసులు కేసు నమోదు చేయకుండానే వదిలిపెట్టారు. దీంతో పోలీసుల తీరుపై మండల రైతులు మండిపడుతున్నారు. వివరాలు.. గత నెలలో మండలంలోని కడవకల్లు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి ఓ తోట పక్కన బొలెరో వాహనం ఉంచి డ్రిప్పు పైపులు వేస్తుండగా అదే సమయంలో తోట నుంచి ఇంటికెళ్తున్న రైతు నాగమణి కేశవ వారిని నిలదీశారు. అలాగే బొలెరో వాహనం తాళం తీసుకునే ప్రయత్నం చేయగా ఇంతలో ఓ వ్యక్తి వాహనంలోకి ఎక్కి అద్దం పైకి ఎత్తి వాహనాన్ని స్టార్ట్ చేసి ముందకుపోనిచ్చాడు. దీంతో ఆ రైతు చేయికి గాయాలయ్యాయి. దీంతో రైతు కేకలు వేస్తూ ఆ వాహనాన్ని వెంబడించినా ఫలితం లేకపోయింది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేసిన పోలీసులు దొంగను నార్పల మండలంలోని కర్ణపుడి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ గ్రామం వెళ్లి బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే చోరీకి పాల్పడిన వ్యక్తి పారిపోయాడు. ఆ దొంగ అధికార పార్టీ నాయకులతో ఫోన్ చేయించడంతో పాటు పోలీసులకు రూ. 30 వేలు ఇవ్వడంతో కేసు నమోదు చేయకుండానే బొలెరో వాహనాన్ని వదిలి పెట్టినట్లు తెలుస్తోంది. మండలంలోని నారాయణ రెడ్డిపల్లె, మడ్డిపల్లి, కడవకల్లు, పుట్లూరు, తదితర గ్రామాల్లో ఇప్పటికే డ్రిప్ వైర్లు చోరీకి గురయ్యాయి. దీంతో డ్రిప్పు వైరు చోరీ చేసిన వారిపై కేసు కూడా నమోదు చేయకుండా వదిలేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వివిధ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చేందుకు వచ్చిన అర్జీదారులతో కిటకిటలాడుతున్న అనంతపురం కలెక్టరేట్

అర్జీలకు వేగంగా పరిష్కారం

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

ప్రజాశక్తి-అనంతపురం

వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 327 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ అర్జీలను వేగంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి అర్జీదారునికి మేలు జరిగేలా పరిష్కారం చూపించాలన్నారు. గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ప్రతినిత్యం మానిటర్ చేస్తూ అర్జీలకు పరిష్కారం చూపించడంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆర్డీవో జి.వెంకటేష్, సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులతో చెలగాటమాడితే సహించం

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రభుత్వం విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడితే సహించేది లేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. పరమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతోందన్నారు. అందుకు ఉన్నత విద్య, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు వసతి, విద్యాదీవెన విడుదల చేయకపోవడమే నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న వసతి, విద్యాదీవెన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు సంబంధించి బీసీ, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు 4 నెలలు మెస్, కాస్మోటిక్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో విద్యను అభ్యర్థిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్ ఉన్న మెస్, కాస్మోటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు పనులు అమలు చేయాలని, లేనిచో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి భీమేష్, పట్టణ అధ్యక్షుడు చందు, సోము, బాలాజీ, హేమంత్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు వైసిపి కృషి : ఎమ్మెల్యే వైవిఆర్

మహిళలకు మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

సిఎం జగన్ పొదుపు సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని క్రీడా మైదానంలో సోమవారం వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్లమెంటు సమన్వయకర్త శంకరనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతూ రాజకీయంగా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అక్క, చెల్లెమ్మల సాధికారతే లక్ష్యంగా సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మహిళలందరూ వైసిపికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, వైస్ ఛైర్‌పర్సన్లు బి.పద్మలత, బి.వరలక్ష్మి, ఎంపీపీ జి.విశాలాక్షి, గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ సి.సునీల్‌యాదవ్, కమిషనర్ జి.శ్రీనివాసులు, ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ బి.భారతి, మెప్మా అధికారి కిరణ్, ఎపిఎం మల్లికార్జున, మండల ఇన్‌ఛార్జి బి.శ్రీనివాస్ రెడ్డి, డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్ రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, కోనా మురళీధర్‌రెడ్డి, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు వి.వరదరాజులు, వాల్మీకి శివ, ఎన్.ఫారూక్, నాయకులు సి.మల్లయ్య యాదవ్, ఎం.రంగస్వామి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

తండ్రి కోసం తనయుడు ప్రచారం

ఎమ్మెల్యే కేశవ్ తరపున ప్రచారం చేస్తున్న విక్రమ్‌సింహా

ప్రజాశక్తి-బెలుగుప్ప

ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా, రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి, జనసేన నాయకులు తెలిపారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శీర్పి గ్రామంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ్ సింహా ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్, మినీమేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసు కుని టిడిపి అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నీ తీరిపోతా యని భరోసా ఇచ్చారు. వైసిపి అరాచకాలను ప్రజలకు వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని సాగనంపాలని ప్రజలను కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న సాంబశివారెడ్డి

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-ఉరవకొండ

వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన నివాసంలో సోమవారం ఎమ్మెల్సీ వై.శివరా మిరెడ్డి బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అందులో విడపన కల్లు మండలం కడదర బెంచి గ్రామానికి చెందిన కె.కొండారెడ్డి రూ. 65వేలు, ఉరవకొండ పట్టణానికి చెందిన మన్నెల రామాంజనేయులుకు రూ. 1.8 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడు తూ ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధులకు సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, రమణయాదవ్, విజయ్, తిప్పారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, కేశన్న, గురుస్వామి పాల్గొన్నారు.

శింగనమల : సిఎం జగన్ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులుతో కలిసి ఆరు మండలాల పరిధిలోని బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 17 కుటుంబాలకు రూ. 25.31 లక్షలు మంజూరు చేయించారు.

'పెన్నా సిమెంట్స్'లో జాతీయ భద్రతా వారోత్సవాలు

పెన్నా సిమెంట్స్‌లో భద్రతా వారోత్సవాల్లో పాల్గొన్న ఉద్యోగులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలో ఉన్న పెన్నా సిమెంట్స్ కర్మాగారంలో సోమవారం జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహించినట్లు సీనియర్ జనరల్ మేనేజర్ పివి. కృష్ణయ్యయాదవ్ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఆయన భద్రత పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులు, కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిశ్రమలో భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాద రహిత కర్మాగారంగా కొనసాగడానికి భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయాలన్నారు. భద్రతా నినాదాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. భద్రతా నియమాలపై విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులకు వ్యాసరచన, చిత్రలేఖనం, భద్రతా నినాదాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ జిఎం పివి.కృష్ణయ్యయాదవ్, కంపెనీ ఉన్నత ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

గుత్తి టౌన్ బ్యాంకు అధ్యక్షుడికి సన్మానం

ఎస్.అబ్దుల్ జిలాన్‌ను సత్కరిస్తున్న కేంద్ర మంత్రి

ప్రజాశక్తి-గుత్తి

దినదినాభివృద్ధి చెందుతూ వందేళ్లు పూర్తి చేసుకున్న 'ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు'కు ప్రశంసలు దక్కాయి. దేశంలోని సహకార పట్టణ బ్యాంకులను ఆర్థిక, సాంకేతికతపరంగా మెరుగు పరచడానికి కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో అంబరీల్లా ఆర్గనైజేషన్ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర హోం శాఖ, సహకార శాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అందులో ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షులు ఎస్.అబ్దుల్ జిలాన్‌ను ఘనంగా సత్కరించారు. రైల్వే శాఖ సహాయ మంత్రి దర్శన విక్రమ్ జర్దోష్ నుంచి జిలాన్ జ్ఞాపిక అందుకున్నారు. కార్యక్రమంలో అంబరీల్లా ఆర్గనైజేషన్ ఛైర్మన్ మెహతా, ఎన్ఎఎఫ్ సియుబి ఛైర్మన్ లక్ష్మీదాస్, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ సిహెచ్ రాఘవేంద్రరావు, ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సిఇఒ ఎస్.మహేశ్వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇళ్లు మంజూరు చేయాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా

అర్బన్ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగర పాలక సంస్థలో పని చేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు ఇళ్ల పట్టాలు, జగనన్న ఇళ్లు మంజూరు చేయాలని సిఐటియు జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర కుమార్, వై.వెంకట నారాయణ, మున్సిపల్ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు అధ్యక్షతన నగరంలోని అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ గత ప్రభు త్వాలు మోసం చేయగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా 'జగనన్న ఇళ్ల'కి అనర్హులుగా చేస్తూ ఇళ్ల స్థలాలు మంజూరు చేయకుండా అన్యాయం చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులు ఉప్పరపల్లి పంచాయతీలోని రాళ్లగుట్ట భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని, ఆ భూమిని మున్సిపల్ కార్మికులకు కేటాయించి వెంటనే డి పట్టాలు ఇవ్వాలని లేనిచో పోరాటాలకు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సమయంలో సంక్షేమ పథకాలు అములు చేస్తామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారు ఎర్రిస్వామి, తిరుమలేశు, పర్మినెంట్ కార్మికుల యూనియన్ నగర అధ్యక్షులు ముత్తురాజు, కోశాధికారి నారాయణస్వామి, మంత్రి వరలక్ష్మి, లక్ష్మీనారా యణ, నాగేంద్ర, సర్దానమ్మ, మరియమ్మ, రవి, ఆదినారాయణ, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నింబగల్లులో 'ఇంటింటికీ మన విశ్వన్న'

నింబగల్లులో ఇంటింటికీ మన విశ్వన్న ప్రచారంలో పాల్గొన్న విశ్వ

ప్రజాశక్తి-ఉరవకొండ

సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేద్దామని ఆ పార్టీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. 'ఇంటింటికీ మన విశ్వన్న' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని నింబగల్లు గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామస్తులు, వైసిపి శ్రేణులు విశ్వపై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచార రథంపై నుంచి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాల తాత్కాలిక ప్రలోభా లకు లొంగి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. దొంగ హామీలతో మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గ్యాంగ్ ను తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, జడ్పిటిసి పార్వతమ్మ, ఎంపిటిసి సోంపల్లి ఈశ్వర్, సర్పంచి కురాకుల సునీత ఓబులేసు, పిఎసిఎస్ డైరెక్టర్ చిదంబరం నాయుడు, సచివాలయ కన్వీనర్ జెట్టి రమేష్, మండల పట్టణ రూరల్ అధ్యక్షులు ఎసి ఎర్రిస్వామి, సుంకన్న, సమన్వయకర్త ఓబన్న, నాయకులు తేజోనాథ్, అశోక్‌కుమార్, చంద్రమ్మ, కె.ఓబులేసు, హనుమప్ప, వెలుగొండ ఓబన్న చౌడప్ప, తిప్పయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే భవిష్యత్తుకు భరోసా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిన్నప్పయ్య

ప్రజాశక్తి-డి.హీరేహాల్

రాష్ట్రంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు చిన్నప్పయ్య పేర్కొన్నారు. హీరేహాల్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే డి.హీరేహాల్ ప్రాంతంలో కుదిరేముఖ్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యమవుతుందన్నారు. ఈ పరిశ్రమ వల్ల వేలాది మందికి ఉపాధి లభించి ప్రతి ఒక్కరూ లక్షాధికారులవుతారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పాలనలో సుజల స్రవంతి కింద ప్రతి ఇంటికీ నీరు అందిస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాన్ని అమలు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా కురుబ అశోక్‌ని ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో అశోక్, పీరా, మునీర్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఉరవకొండ

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలను రూపుమాపవచ్చని ఉరవకొండ మలేరియా నివారణ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో దోమల నివారణకై పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సర్పంచి లాలెప్ప ఆధ్వర్యంలో సోమవారం పలుచోట్ల పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిశుభ్ర నెలకొన్న చోట గ్రామపంచాయతీ స్వీపర్ల ద్వారా శుభ్రం చేయించారు. నీటి నిల్వపై వేస్ట్ ఆయిల్ చల్లడం ద్వారా దోమ పుట్టుకకు చెక్ పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో వజ్రకరూరు మండల ఇఒఆర్‌డి సదాశివం, కొనకొండ్ల గ్రామపంచాయతీ వైద్య ఆరోగ్య సిబ్బంది పద్మావతి, బాబావలి, శిరీష, ఎంఎల్‌హెచ్‌పి ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆసుపత్రి సూపరింటెండెంట్

అమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం

అనంతపురం : అమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో రమణారెడ్డి సహకారంతో నగరంలోని ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ వేసవిలో ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రమణారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ స్నేహలత, సునీత, పద్మ, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప పాల్గొన్నారు.

బిఎల్ఒల సమావేశం

పుట్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ మల్లికార్జునస్వామి ఆధ్వ ర్యంలో బిఎల్ఒల సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లు, సౌకర్యాలు, తదితర అంశాలను గుర్తుంచుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే వాటిని సరి చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, ఆర్ఐ కిష్టప్ప, బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

రాయదుర్గం : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ చిట్టిబాబు ఆధ్వ ర్యంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, కౌన్సిలర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

శిబిరంలో రక్తదానం చేస్తున్న ఆలం అభిమానులు

'ఆలం' రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-నార్పల

టిడిపి జిల్లా నాయకులు, వెంకట వకుళ ఫౌండేషన్ ఛైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలోని ఆలం క్యాంపు కార్యాలయం వద్ద అభిమానుల మధ్య కోలాహలంగా జరిగాయి. ముందుగా అభిమానులు ఆలం చేత కేక్ కట్ చేయించారు. అక్కడే ఏర్పాటు చేసిన శిబిరంలో 317 మంది రక్తదానం చేశారు. అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. శిబిరంలో మండల కన్వీనర్ ఎర్రనాగప్ప, నాయకులు ఆలం నాగార్జున, చంద్రబాబు, పిట్టు రంగారెడ్డి, గూగూడు జాఫర్‌వలి, నర్సాపురం రవికుమార్, జయరాం, పిఎల్ లక్ష్మీనారాయణ, హుస్సేన్‌పీరా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒకు 'ఉపాధి' సిబ్బంది వినతి

ప్రజాశక్తి-బెళుగుప్ప

పిఆర్‌సి 23 శాతం ప్రకటించాలని ఉపాధి హామీ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పిఆర్‌సి టిఎలకు 23 శాతం, ఎఫ్ఎలకు 30 శాతం అమలుపరచాలన్నారు. గ్రాట్యుటీ, ఉద్యోగ భద్రత, తదితర డిమాండ్లను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో టిఎలు భాగ్యలక్ష్మి, స్వాతి, ఉపాధి సిబ్బంది నాగేంద్రప్ప, సూర్య ప్రకాష్, విజయ్‌కుమార్, సిఒలు అనిల్‌కుమార్, నిర్మల, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

పామిడి ఆసుపత్రి వద్ద వైసిపి ఐటి విభాగం నాయకులు

ప్రజాశక్తి-పామిడి

రాష్ట్రంలో వైద్యరంగంపై సిఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని వైసిపి ఐటి వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద సోమవారం ఆయన వైద్యరంగం అభివృద్ధిపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యరంగం అభి వృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. పామిడిలో రూ. 7 కోట్లతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించిందని తెలిపారు. రాష్ట్రంలోని పౌరులకు టెలీ మెడిసిన్ సేవల కల్పనలో దేశంలోనే ఎపి తొలి స్థానంలో ఉంద న్నారు. దేశంలోనే తొలిసారిగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేసిందన్నారు. కార్య క్రమంలో వైసిపి నాయకులు పెద్ద కాలువ వినోద్, శివ రాథోడ్, నరేంద్ర, రామాంజనేయులు, నాగేష్ యాదవ్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి విక్రేత అరెస్ట్

గుత్తి : పట్టణ శివారులోని పత్తికొండ రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న సౌదా నరేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఇన్‌ఛార్జి సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ బి.నబిరసూల్ గంజాయి విక్రేత అరెస్టు వివరాలు వెల్లడించారు. మండలంలోని టి.కొత్తపల్లికి చెందిన సౌదా నరేష్ అలియాస్ ముంబై నరేష్ అలియాస్ గాలిగాడు గంజాయి విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అతడి వద్ద 420 గ్రాములు కలిగిన 52 గంజాయి ప్యాకెట్లు, 720 గ్రాముల లూజు గంజాయి స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఇతడిపై గతంలో నాటుసారా, పలు చోరీ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో మరికొందరు ఉన్నారని, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాశం, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

దానిమ్మ తోటకు నిప్పు

పుట్లూరు : మండలంలోని కందికాపుల గ్రామానికి చెందిన రైతు శివశంకర్ రెడ్డి దానిమ్మ తోటకు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో తోటలోని దానిమ్మ చెట్లు, స్టార్టర్ బాక్స్, డ్రిప్ పైపులు కాలిపోయాయి. తద్వారా రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రాయదుర్గం రూరల్ : అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం 74-ఉడేగోళం సమీపంలో సెబ్ అధికాలు సాయంత్రం పట్టుకున్నారు. బేలోడు గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత ఒకరు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. రూ. 10 వేలు అపరాధ రుసుము విధించినట్లు అధికారులు తెలిపారు.

విద్యార్థికి కన్నీటి వీడ్కోలు

పెద్దవడుగూరు : మండలంలోని అప్పేచెర్ల గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి శేషారెడ్డి తమిళనాడు లోని మహాబలిపురం బీచ్‌లో స్నానానికి వెళ్లి సముద్రంలో గల్లంతైన విషయం తెలిసిందే. విద్యార్థి మృతదేహం సోమవారం తెల్లవారుజామున సొంత గ్రామానికి తీసుకొచ్చారు. ఎస్ఐ శ్రీనివాసులు విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు ఉదయం 8 గంటల సమ యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఒక్కగానొక్క కుమారుడు ఇలా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

కామ్రేడ్ పోతన్నకు నివాళి

ప్రజాశక్తి-శింగనమల

కామ్రేడ్ కొండపల్లి పోతన్న 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని చిన్నజలాల పురం గ్రామంలో స్థూపం వద్ద ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పోతన్న ఎపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా, సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా పని చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు, హక్కుల కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామ న్నారు. కార్యక్రమంలో కొండపల్లి నాగమణెమ్మ, కె.చంద్రశేఖర్, కె.రాము, చంద్రకళ, అనురాధ, నరసిం హులు, నియోజకవర్గం అధ్యక్షులు మధుయాదవ్, చేనేత మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి మునిస్వామి, రూప్లానాయక్, నర్సింహారెడ్డి, గంగయ్య, దుబ్బన్న పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లే దారి కోసం వినతి

తహశీల్దార్ రామాంజనమ్మకు అర్జీ ఇస్తున్న దళిత రైతులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని కల్లుదేవనపల్లిలో కొందరు భూస్వాములు పొలలకు వెళ్లే దారిని అడ్డుకుంటున్నారని సోమవారం దళిత రైతులు అంగడి పెద్దయ్య, హరిజన గంగమ్మ, హరిజన ఆంజనేయులు, హరి జన హనుమంతు తహశీల్దార్ రామాంజనమ్మకు ఫిర్యాదు చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ఒకే రైతుకు 80 ఎకరాల పొలం ఉన్నందున గతంలో ప్రభుత్వం సీలింగ్ యాక్ట్ కింద పేదలకు పంపిణీ చేసిందన్నారు. భూస్వాముల సాగు భూములకు దిగువన మా భూములు ఉన్నందున సాగునీరు అంద కుండా, పొలాలకు గట్ల మీద కూడా వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, దళితుల పేరుతో దూషిస్తున్నారని వాపోయారు. తమ పొలాలకు ప్రత్యామ్నాయంగా దారి చూపడంతో పాటు సాగు నీరందేలా ఉపాధి హామీ కింద కాలువల మరమ్మతులు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో చిన్న బసప్ప, హనుమంతప్ప, చంద్రబాబు, తిమ్మిరెడ్డి ఉన్నారు

రాయదుర్గం కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

కలెక్టర్ గౌతమికి ఫిర్యాదు చేస్తున్న బిఎస్పీ నాయకులు

రాయదుర్గం : రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్‌పై బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమికి ఫిర్యాదు చేశారు. బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం, ఇన్‌ఛార్జి కాసాని నాగరాజు, రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లేకల్లు, రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఉలిగప్ప, వర్కింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప, ఓబులేసుతో పాటు చిందునూరు నాగరాజు అనంతపురంలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. నాగరాజు మాట్లాడుతూ కమిషనర్ కిషోర్ ప్రొటోకాల్ విస్మరించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఇంటికి వెళ్లి సన్మానించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో కలెక్టర్ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

హుండీ లెక్కింపు

పెద్దపప్పూరు : మండలంలోని చక్రభవానీ భీమలింగేశ్వర అశ్వత్థ నారాయణస్వామి దేవస్థానం హుండీలను సోమవారం లెక్కించారు. అందులో శాశ్వత హుండీ ద్వారా రూ. 2,55,334, తాత్కాలిక హుండీల ద్వారా రూ. 5,32,863 ఆదాయం వచ్చినట్లు ఇఒ సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయానికి వితరణ

శింగనమల : స్థానిక వికలాంగుల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి సోమవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట ఓబులేసు రూ. 35వేల విలువ చేసే ఎలక్ట్రికల్ సామగ్రి అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు చేయూతనందించాలని కోరారు.

'జయహో బిసి' సభకు తరలిన తెలుగుతమ్ముళ్లు

అనంతపురం : ఈ నెల 5వ తేదీ టిడిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగే 'జయహో బిసి'(బిసి డిక్లరేషన్ విడుదల) రాష్ట్ర స్థాయి బహిరంగ సభకు సోమవారం అనంతపురం నుంచి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. వారిలో బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ విశాలాక్షి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, బి.నాగేంద్ర, కుమ్మర శాలివాహన సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ కె.ఓబుళపతి, భానుకోట రామాంజనేయులు, ప్రదీప్, మాధవి, వడ్డే వన్నూర్ ,పెద్దన్న, తదితరులు ఉన్నారు.

స్కూల్ ఫండ్స్ దుర్వినియోగంపై ఫిర్యాదు

స్పందనలో ఫిర్యాదు చేస్తున్న వీరనాగరాజు

పెద్దపప్పూరు : స్థానిక జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఆదినారాయణరెడ్డి ఎవరికీ తెలియ కుండా స్కూల్ ఫండ్స్ నుంచి రూ. 2,12,500 డ్రా చేశారని సోమవారం స్కూల్ కమిటీ ఛైర్మన్ వీరనాగరాజు స్పందనలో ఫిర్యాదు చేశారు. వీరనాగరాజు మాట్లాడుతూ నగదు డ్రా చేసిన విషయంపై ఇప్పటికే ఎంఇఒలు ఇద్దరికీ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. నగదు డ్రా చేసిన విషయంలో హెచ్‌ఎంకు సహకరించిన బ్యాంకు అధికారులు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్‌పై వెంటనే విచారణ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఎంను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.